# ఆరు రోజుల అనుభవం

–గంటి రమాదేవి

రాయచోటి నుంచి రాజమండ్రి ప్రయాణం అనుకోకుండా మొదలయింది.

మా పెదనాన్న కూతురికి పెళ్ళి సంబంధం, విషయంగా.

"ఒరే అన్నయ్యా! మీ బావగారు, చిరంజీవి ఫేస్ కట్‌తో, నాగార్జున పర్సనాలిటితో, చలాకీ వెంకటేష్‌లా వుండాలిరా" అన్నప్పుడు భళ్ళున నవ్వబోయి తమాయించుకున్నాను. నేను నవ్వానంటే సరోజ నాతో

కలిపింది.

మేం ఇద్దరమూ బ్రహ్మచారులమే!

బస్సు ధవళేశ్వరం దాటింది. దేశంలో చాలా భాగం చూశాను. ఎయిర్ ఫోర్స్‌లో వుండగా.

కాని ఈ కోనసీమలో వుండే అద్భుత దృశ్యాల్ని ఎక్కడా చూళ్ళేదు.

బస్సు వెడుతుంటే మైళ్ళకొద్దీ వెన్నంటి వచ్చే పంట కాలవలు, దాన్లో కదిలీ కదలనట్టు తేలిపోతూ వెళ్ళే రాదారి పడవలు. పడవను తాటితో కట్టి లాక్కెళ్ళే పడవవాళ్ళు. నీలాకాశంలో చిత్రకారుడు పెద్దకుంచెతో ఆకుపచ్చ రంగు పూసినట్టుగా కనపడే కొబ్బరిచెట్లు శిరోభాగాలు.

రోడ్డు పొడవునా అక్కడక్కడ కనపడే పూలతోటలు జామ తోటలు. పలకమారిన పళ్ళను కొరికి తింటూ, పాలెగాళ్ళ అదిలింపులకు ఎకసక్కెంగా "క్రీ క్రీ" అంటూ ఎగిరిపోయే ఆకుపచ్చని రామచిలుకలు.

వారం పదిరోజులు మాట్లాడదు.

"ఒరే సుబ్బీ! కోనసీమలో మనకు కావల్సిన పెళ్ళికొడుకున్నాట్ట. ఇంజనీరీ చదివి అయిదరాబాదులో వుద్యోగంలో వున్నాడని మన సుబ్బారాయుడు చెప్పినాడు. మన ఓబులేసు వుండ్లే – ఆడ్నె కొంచబో – "

మా పెదనాన్న అన్నాడు.

నేను ప్రయాణమయ్యాను వెంటనే. నా భయం నాది. "ఒరే! సుబ్బీ ఆ పొడు మిల్రిడీకిబోయి, పెళ్ళీ గిళ్ళీ లేకుండా తిర్గతావుండావు గద్రా! సరోజ పెళ్ళితోబాటు నీది ఐబోతే వేరే ఖర్చులు బన్లే! నీలాగే ఆ గోబిలం మిల్రిడీలో బోయిండ్లేదా ఆడు చేసుకోలేదా" అనే

ఈ రికార్డింగ్ హేమర్ విన్లేక సరే అన్నాడు.

రాయచోటి నుంచి విజయవాడ వచ్చి, విజయవాడ నుంచి రాజమండ్రి బస్సెక్కాను. మర్నాడు అమలాపురం బయల్దేరాను. నాతో ఓబులేసు రాలేదు. వాడికి మలేరియా–

ఆ బస్సులో ఎక్కుతూనే హఠాత్తుగా గుర్తుకొచ్చాడు మూర్తి. "ఆయ్! అవలాపురవాండి. మీరెంతిచ్చారు. కనవా సిల్లరి రావులపాలెంలో ఇత్తా" అని కోనసీమ యాసతో అంటూంటే గుర్తుకొచ్చాడు.

సొరకాయ కోతల క్రిష్ణమూర్తి!

పాపం – అతని అసలు పేరు కాదది. మేమంతా ఎయిర్ ఫోర్సులో పని చేస్తున్నప్పుడు మన తెలుగు వాళ్ళంతా పెట్టిన పేరు. దాదాపు మా సర్వీసు పదిహేనేళ్ళలో మేం ఇద్దరం కలిసి సికింద్రాబాద్, చండీగడ్, జోర్హాద్, గువహాతి, షిల్లాంగులు తిరిగాము. ఒక ఏడాదిపాటు మూర్తి ఢిల్లీ ఎయిర్ క్వార్టర్స్‌లో మేనేజ్ చేశాడు. మా ఇద్దరినీ ఒక 'కామన్ థ్రెడ్' (ఒకే సూత్రం అనొచ్చు)

సృష్టిలో వుండే అసంఖ్యాకంగా వుండే రంగులు కొన్ని వందలు ఇక్కడే వున్నాయి. రావులపాలెం రాగానే కండక్టరు నాకివ్వవలసిన చిల్లర ఇచ్చేసాడు.

అమలాపురం వెళ్ళే సరికి కనుచీకటి పడుతోంది. ఇంకా అక్కడ నుంచి మరో బస్సెక్కాలి.

బస్సు కోసం ఎదురు చూస్తే వుంటే సొరకాయ కోతల కృష్ణమూర్తి మళ్ళీ గుర్తుకొచ్చాడు.

మూర్తిగాడు ఇక్కడే ఎక్కడో వుంటాడు. వాడిది కోనసీమే. సర్వీసులో నుంచి వచ్చి మూడేళ్ళవుతోంది. మేమిద్దరం దాదాపు ఒకేసారి ఎయిర్ ఫోర్సు నుంచి బయటకొచ్చాం.

మూర్తి కోతల వరకొస్తే దానికి అంతూ దరీ వుండదు.

మాకు సంవత్సరానికి రెండు నెలలు సెలవిస్తారు ఆ సెలవల్లో మూర్తి వాలిక్క అడ్డేలేదు.

మచ్చుకి ఒకటో రెండో–

ఓసారి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఒకటి లోలెవల్లో ఫ్లై అవుతూ వాళ్ళ వూరిమీద నుంచి పోయిందట.

మూర్తి భుజంమీద కండవా తీసి ఎగరేస్తూ "ఒరే! బదుద్దాయి. నేనిక్కడున్నాగ్రా – అలా వెళిపోతావేంటే – ఇక్కడ – ఇక్కడ – అవి అరిచాట్ట.

"ఎవరు మూర్తీ" అని సహచరులడిగితే



''వాడు నా అసిస్టెంటు. మీరు విమానం చూడాలన్నారు గదా అని వారం క్రితం ఉత్తరం రాసాను. చవట తీసుకొచ్చాడు. ఏం లాభం దింపకుండా వెళ్ళిపోయాడు.-''

చుట్టూరా వున్న జనం మూర్తిని ఆరాధనతో చూసి, అడిగారు.

''మరి వాడ్నేం చేస్తావు-''

''డిస్మిసే'' అన్నాట్ట మూర్తి క్యాజువల్‌గా.

మూర్తికి పెందరాళే నిద్రలేచే అలవాటు లేదు. బిల్లెట్స్ (సోల్జర్స్ వుండే ఆవాసాలు)లో మేమే బలవంతంగా లేపి తీసుకెళ్ళే వాళ్ళం. అంతలేటుగా లేవడానికి మరో కారణం - మూర్తికున్న అలవాటు. చీప్‌గా దొరికే ''త్రీ హార్సెస్'' మద్యం తాగేవాడు సందు దొరికినప్పుడల్లా.

అలా తాగేసి పడిపోయి దెబ్బలు తగిలించుకున్నాడు ఎక్కడో.

వాళ్ళ వూళ్ళో వాళ్ళకి చెప్పేదేమిటంటే-

''ఇండియాకి పాకిస్తాన్‌కి యుద్ధం వచ్చింది. నేను ఫైటర్ విమానంలో, సియాల్ కోడ్, లాహోర్, షక్కర్‌ఘడ్, ఇస్లామాబాద్‌ల మీద బాంబులు వేసి వస్తూంటే ఓ బచ్చానాకొడుకు నా విమానాన్ని పేల్చేసాడు- అదే ఈ గాయం-''

జనంలో ఒకరడిగారు మూర్తిని - ''మూర్తీ! ఈ మధ్యన మనకెవరితోను యుద్ధం రాలేదు కదా-?

''అదే నాకు చిరాకు- ప్రతీ యుద్ధమూ పేపర్లో రాదు. కొన్ని యుద్ధాలు రహస్యంగా జరుగుతాయి. అవి మీ సివిలియన్లకు తెలియదు -'' అని దబాయించాడుట.

అసలు విషయం ఏమిటంటే, మేమిద్దరం కూడా క్లర్క్ జనరల్ డ్యూటీ (C.GD.) కేటగిరీ వాళ్ళమే. మన ఆఫీసుల్లో కాగితాలతోను, ఫైళ్ళతోను కుస్తీ పట్టే గుమస్తాల లాగ అన్నమాట - ఎయిర్ ఫోర్సులో.

బెండమూర్లంక బస్సు వచ్చింది. రాజమండ్రీలో పెళ్ళికొడుకు అన్నగార్ని కలుసుకున్నాను. ఆయన, ఆయన భార్య సరోజ ఫోటో చూసి ''పిల్ల బంగారపు బొమ్మ- అయితే మా నాన్నగారిదే ఆఖరి మాట. మా తమ్ముడు కూడా ఆయన మాటంటే ఫిరంగి తూటాలాగే భావిస్తాడు -''

అలా అని చెప్పి పెళ్ళికొడుకు అన్నా వదిన్నీకలిసి నన్నిలా పంపించారు, బెండమూర్లంకకి.

నాకూ సరదాగానే వుంది.. ఎక్కడి రాయచోటి, ఎక్కడ బెండమూర్లంక.

మనవాళ్ళు హానీమూన్‌కి బెంగుళూరు, మైసూరు, ఊటీ, కాశ్మీరు వెడతారు - ఇక్కడికొస్తే చాలదూ - ఒకే రాష్ట్రంలో వున్న మనికి ఒకళ్ళ గురించి మరోళ్ళకి అసలు తెలీదు. కరీనంగరు వాళ్ళు కాకినాడకి, రాయచోటి వాళ్ళు రాజమండ్రికి ప్రయాణాలు చేసినప్పుడే మన రాష్ట్రపు రిచ్‌నెస్ తెలిసేది.

బస్సు బయలు దేరింది.

అమలాపురం కలకలలాడిపోతూ వుంది - ఆ రాత్రిపూట.

మార్కాపురంలోను, రాయచోటిలోను కనపడే దృశ్యం ఇక్కడా కనపడింది నాకు.

ఒకే ఒక్క స్వీటు పళ్ళెంలో పెట్టి అమ్ముకునే వాళ్ళు. కొన్ని సామ్యాలున్నాయి - వాటికీ, అమలాపురానికీ!

పేరూరుపేట దగ్గర బస్సు మలుపు తిరిగింది. (పక్కన కూచున్న ఆయన దయవల్ల ఈ పేర్లు తెలిసాయి నాకు). అల్లవరంలో ఆగింది. తర్వాత "అలహాబాదులాగ ఇది అలహావరం. తెలుగులో నాని, నాని అల్లవరం అయింది. "అల్లా" పేరుమీద వెలిసిన గ్రామం అని చెప్పాడాయన.

బస్సులోంచి తల బయట పెట్టి చూసాను.

పుచ్చపువ్వులా వెన్నెల.

మళ్ళీ మూర్తి ఆలోచనలు ముసురుకున్నాయి.

మా S.K.K. Murthy -

(ఎయిర్‌ఫోర్సులో మర్లోలా వ్యవహరిస్తారు) పెళ్ళి చేసుకున్నాడా? S.K.K. అంటే సొరకాయ కోతలు అన్నది మేం పెట్టిందే - అతని అసలు పేరు శిఖాకొల్లు కృష్ణమూర్తి.



## కాదనను

"వర్షంలో తడిసి, వొళ్ళంతా చూపించే పాత్రల్లో ముద్దుల సన్నివేశాల్లో... రవిక లేకుండా నటించే సన్నివేశాల్లో నిర్మాత ఎంత పారితోషికం ఇచ్చినా వేను వెయ్యను. నా వర్సనాలిటీకి ఆ పాత్రలు సరిపడవు. ఫామిలీ కారెక్టర్స్‌లో గ్లామర్‌గా నటించాల్సి వస్తే కాదనను" అని అంటోంది నటి సితార.

— మానస

కృష్ణమూర్తి ప్రగల్భాల్లో (కొన్ని వందలుంటాయనుకుంటా) మరొకటి గుర్తుకొచ్చింది ఆ వెన్నెల చూస్తుంటే-

"పున్నమి రాత్రుళ్ళలో మా వూరికి పెద్దలు వస్తారు - పెద్దలంటే ప్రేతాత్మలన్నమాట. ఆ రాత్రి మేం పిండివంటలు అవీ చేసి ఒక దగ్గర పెడతాం. మేం వెనక్కి వెళ్ళిమర్నాడు వస్తే అవన్నీ తినేస్తారు వాళ్ళు..."

"వాళ్ళు ఎక్కడ్నుంచి వస్తారు?" నేను అడిగాను.

"సముద్రం మీంచి. మావూరు. సముద్రం దగ్గర కదూ-"

మరి మీ పెద్దలు నేలమీద వుండకుండా సముద్రం మీదకెందుకెళ్ళారు. కోతల కృష్ణమూర్తీ" వెటకారంగా అడిగాను.

"ఓసి పిచ్చి డబ్బారేకుల సుబ్బారాయుడూ? ప్రేతాత్మలు సముద్రం మీద కాక పాతాళంలో వుంటాయా -" అన్నాడు. మూర్తి నాపేరు మీద దెబ్బ తీసాడు. నాపేరు రాయుడు D.R.S. దండమూడి రామసుబ్బారాయుడు. దాన్ని డబ్బారేకుల సుబ్బారాయుడుగా మార్చేసాడు."

వాడి జోక్‌కి నాకే నవ్వాగలేదు.

ఉలిక్కిపడి ఆలోచనల నుండి తేరుకున్నాను.


బస్సు ఆగిపోయింది... టైర్ పంక్చర్-"

జనం ఒక్కొక్కళ్ళే దిగుతున్నారు- "ఎదవ బస్సు- ఈ రూట్లో ఎప్పుడూ యింతే - ఈ డిపో వాళ్లకి ఈ రూటంటే మలకన. డొక్కు బస్సులు నడుపుతారు -" అని గొణుక్కుంటున్నారు ప్రయాణీకులు.

కండక్టరును ఎవరూ నిలదీయడం లేదు. డబ్బులడగడం లేదు. ఇది ఇక్కడ మామూలేమో!

"ఒరే! ఎంకటేస్లూ! ఆ సీట్లు కిందెయ్యి. మనక రాత్రి జాగరణే! రేపు ఫస్టు బస్సు వచ్చినాక నూసుకుందారి-" డ్రైవరు కండక్టరుతో అంటున్నాడు.

నేను బస్సు దిగాను...






## ఓవర్‌టైం

"ఏమిటే! ఆదనపు గంటల ఆనంద నిలయం!" అని ఆ ఇంటిమీద రాసుందేమిటి!"

"ఆ... మరేంలేదు! ఓవర్‌టైం సొమ్ముతో ఇల్లు కట్టాడు ఆ ఉద్యోగి."

"ఆ...!"

—డా.ఆర్.విజయకుమార్ (రెడ్డిపాలెం)

నడిచి పోతూన్న జనాన్ని అందుకుని అడిగాను.

"ఇదే వూరండీ- బెండమూర్లంక ఇంకా ఎంత దూరముందీ" అని.

వాళ్ళు ఆ వూరిపేరు చెప్పారు.

చురక తగిలిన వాడిలా వులిక్కి పడ్డాను.

అది మాకోతల మూర్తి వూరే!

దీన్నేమంటారో తెలియదు -ఇంట్యూషన్‌కి, సిక్త్ సెన్స్, టెలిపతీ-" మనసు మూలల్లో ఎక్కడో నాకు మూర్తిని చూడాలని వుంది.

నే వచ్చిన పని పెళ్ళి సంబంధం. అది సెటిలయితేనే గాని నాకు మనసు కుదుట పడదు. మూర్తిని చూడాలన్న నా కోరికను వెట్టేసాను - ఇంతసేపూ- ఇప్పుడు చాలా ఉత్కంఠంగా - మూర్తిని చూడాలని.

ఊర్లో ప్రవేశించాను.

ఊరు చిన్నది... మినుకు మినుకు మంటూ దీపాలు వెలుగుతున్నాయి...

నాతోపాటు గమ్యస్థానానికి చేరవలసిన వాళ్ళతో కలవడమా! మూర్తి ఇంటికి వెళ్ళడమా అని ఆలోచించే లోపలే నాతో వచ్చిన ప్రయాణీకులు కనుమరుగయ్యారు.

ఏం చెయ్యాలో తెలియక దిక్కులు చూస్తూ వుంటే కనపడింది ఆ ఇల్లు -

బాగా దూరంగా వున్నా కనపడుతోంది.

రాత్రి బాగా ప్రొద్దుపోయినా ఇంటినిండా దీపాలతో కళకళ లాడుతూ వుంది.

అప్రయత్నంగా ఆ వైపు నడిచాను. అక్కడ వీధిలోనే కనిపించాడు మూర్తి. హడావిడి పడిపోతూ కనపడ్డాడు. నన్ను చూసి ఆశ్చర్యపోయి, సంభ్రమంగా దగ్గరకొచ్చి.

"మిత్రమా! ఇదే కాకతాళీయం అంటారు - టైము లేక ఎవ్వరికీ రాయలేక పోయాను. క్లోజ్ వాళ్ళకి టెలిగ్రాములు పంపించాను. నా టెలిగ్రాము అంది బయలుదేరి వచ్చేసావన్న మాట -"



## గౌరవం

"ఏరా ఎదురింటమ్మాయి చెయ్యి పట్టుకున్నావట" కోపంగా అడిగాడు తండ్రి.

"అవును నాన్నా! 'కాలు' పట్టుకుంటే మన 'వంశగౌరవం' పోతుందని చెయ్యే పట్టుకున్నాను!" చెప్పాడు పుత్రరత్నం.

—తలారి వెంకటసుబ్బారావు (నిడదవోలు)

అన్నాడు ఆప్యాయంగా.

సరోజ పెళ్ళి సంబంధం గురించి వచ్చినట్టు చెప్పాను.

"దేనికి టెలిగ్రామ్" అనడిగాను.

ఈ రాత్రి రెండు గంటలకు నా పెళ్ళి - అంతా వ్యవధి లేకుండా జరిగి పోయింది-"

మూర్తి సంగతి తెలిసి నేనెలా నమ్ముతాను?

"ఇంకా నీ పాత అలవాటు మార్లేదన్నమాట! అనడిగాను.

ఇంతలో ఎవరో లోపల్నించి కేకవేశారు.

"ఏడీ- పెళ్ళికొడుకు- మంగళ స్నానాలకు నీళ్ళు రెడీ-"

"నిజంగా నా పెళ్ళే - నువ్వింకా వాయిల్పాడులోనే వుంటున్నావా?-అక్కడికే పంపా టెలిగ్రామ్-" అన్నాడు. అదీ సంగతి... అందుకే అందలేదు.

"ఇప్పుడక్కడ లేను. రాయచోటిలో వుంటున్నాను. ఎల్.ఐ.సీలో వుద్యోగం-"

"పెళ్ళయిందా?-"

"నా మొహం - నలభైల్లో పడ్డాను" అన్నాను.

"నీదంతా చాదస్తం. ఇంకా ముప్పై అయిదేగా- మాస్తూవుండు. నా పెళ్ళయ్యేలోపలా నీకు ఓ మాంచి కోనసీమ పిల్లను చూస్తాను -" అన్నాడు వాడు లోపలి కెడుతూ-

మూర్తి పెళ్ళి జోకు కాదని తేలింది.

పెళ్ళి వారితోపాటు నేనూ భోజనం చేసాను. ముహూర్తానికి ఇంకా టైముంది.

మూర్తి పెళ్ళి గెటప్‌లో వింతగా వున్నాడు. నుదుట నామం. బుగ్గను చుక్క. పలుచబడ్డ జుట్టు, నుదుటిమీద పడుతూ.

"మా ఇల్లు చూద్దుగాని రారా-" అని తీసుకెళ్ళాడు.

నాలుగిళ్ళ మండువా ఇల్లు. ఒక సైడంతా పెళ్ళి సామాన్లు అవీ, పెరట్లో గాడిపొయ్యి తవ్వారు.

వెయ్యివాట్ల బల్బులు వెలిగి పోతున్నాయి.

నలుగురయిదుగురు పనసకాయలు కొడుతున్నారు. గుట్టగా వంకాయలు పోసి వున్నాయి తాటిచాప మీద. గుమ్మడి కాయలు, అరటి కాయలు - మానె డబ్బాలు - కిరోసిన్ కేన్లు -

ఇంకోవైపు వెళ్ళాం. తలుపులు దగ్గరగా వేసివున్నాయి.

"ఇది అయిదు రోజుల పెళ్ళి. పెళ్ళయింతే వరకు నువ్వు కదలకూడదు. ఆ బెండమూర్లంకాయన్ని ఇక్కడికే పిలిపిస్తాను. ఈ గదిలో మీ మకాం-" అని తలుపులు తెరిచాడు.

కెవ్వుమనే అరుపులు గది నిండా.

ఆకాశంలో నక్షత్రాల్లా వెలిగిపోతూ ఏడెనిమిది మంది ఆడ పిల్లలు, చీరెలు కట్టుకుంటున్నారు.

చిలకాకుపచ్చ పట్టుచీరలు, ఆకాశ నీలపు పట్టుచీరలు, క్రీమ్‌కలర్, ఎర్రమామిడి పిందెల బోర్డరుతో చీరలు.

ఆ దీపాల కాంతిలో నాకో విషయం అర్థమైంది.

కోనసీమ ఆడపిల్ల అందం. అందులో ఒక మెరుపుతీగ అందం. కిలో వాట్ శక్తితో నా గుండెను తాకింది....

తలుపులు మూసుకున్నాయి. బయట గంపల కొద్దీ బంతిపూలు, చేమంతి పూలు - వళ్ళేలతో బొండు మల్లెలు.

బయటకు వచ్చాను. పందిట్లో వాసల పరుస్తున్నారెవరో. పందిరి చాలా విశాలంగా వుంది.

పందిరికి దూరంగా పొగడ చెట్టు. దాని క్రింద నిలబడ్డాను. పొగడపూల వాసనలో, చీర కట్టుకుంటున్న మెరుపుతీగ గుర్తుకొచ్చింది.

అడ్డంగా కోతలు కోసే మూర్తి చాలా మారిపోయాడు.

అతని పెళ్ళి నిజమే-

నాకు పెళ్ళికూతుర్ని చూపిస్తాననడం నిజమే!

వాడు చెప్పినట్టు నాకింకా ముప్పై అయిదు రాలేదు! సివిలియన్స్‌లో ఈ వయస్సుకు పెళ్ళికాని వాళ్ళెంతమందో-

పదకొండున్నరకే మొదలయ్యాయి పెళ్ళి తంతులు

పెళ్ళిపందిరంతా జనం నిండిపోయారు. మూర్తి చాలా పలుకుబడి మనిషిలా వున్నాడు- చాలా మంది వచ్చారు.

ఇక్కడ పెళ్ళి విచిత్రంగా వుంది.

మంత్రాలు అన్నీ అయిన తర్వాత ముహూర్తానికి ఇంకా అరగంట సేపు గ్యాప్ వుంది. వేద పండితులు ఆ గేప్‌ను, ఏవో మంత్రాలతో (అవి మంత్రాలు కావని - వాటిని పన్‌సంబారని తర్వాత మూర్తి చెప్పాడు), పూరిస్తున్నారు.

పెళ్ళిలో ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా నా మనస్సు కలుక్కుమంటోంది.


జీలకర్ర, బెల్లం పెళ్ళి ముహూర్తానికి పెట్టారు. ముహూర్తమయిన తర్వాత అందరిలోనూ టెన్షన్ తగ్గి, రిలీఫ్ నెస్ వచ్చింది.

ఉంకువ సొమ్ములు, కంకణ దారాలు, కర్పూర వసంతాలు, కమ్మటి గంధాలు, కొంగుముళ్ళు, సన్నికల్లుమీద కాలు తొక్కడాలు, గంధాక్షతల తలంబ్రాలు, అన్నీ దగ్గరుండి చూసాను.

అయిదు రోజులూ, పగలూ రాత్రి ఊరివారం దరికీ బంతి భోజనాలు, పేకాటలు, యువతీ యువకుల వోర చూపులు, లాజ హోమాలు, పిల్లం అల్లర్లూ, పడుగ జీరకాలు అన్నీ నాకు వింతగా, ఆసక్తిగాను వున్నాయి.

ఆ అయిదు రోజులూ నన్ను మూర్తి ఎక్కడికీ కదలనివ్వలేదు. అయిదురోజుల నా అవసరాలన్నీ మొగలిపువ్వులాంటి "ఆ" అమ్మాయే చూసింది.

తర్వాత తెలిసింది. అది మూర్తి చేసిన






## క్లయిమాక్స్

సినిమా విడుదలయిన తర్వాత మరలా క్లైమాక్స్ వరకు 'రీ-షూట్' చేసి కలపటం చాలా అరుదుగా ఉంటుంది. ఇటీవల విడుదలయిన సురేష్ ప్రొడక్షన్స్ 'అక్కాచెల్లెళ్ళు' చిత్రం క్లైమాక్స్ భాగం వరకు మరలా 'రీ-షూట్' చేసి కలిపారు. అదీ సురేష్ అధినేత రామానాయుడుగారు ఈ నిర్ణయం తీసుకున్నారంటే అటు సినీ పరిశ్రమలోని వారు. ఇటు సినీ ప్రేక్షకులు ఆలోచించాల్సి విషయమే.

— మాధవ

ఏర్పాటని. ఆ అమ్మాయి మూర్తికి వరస చెల్లెలు. పేరు గౌరి.

నాకు వయసు దాటిపోయిందని అనుకునే వాడ్ని. గౌరి నాలో ఆ అనుమానాన్ని పారద్రోలింది

నాగవెల్లి అయి అంతా ఎవరిదారిన వారు వెళ్ళారు.

ఆ సాయంత్రం నా మనసులోని మాట చెప్పాను.

ఆనందంతో మూర్తి కరచాలనం చేసి అన్నాడు. "నేను అనుకున్నది -అయింది - సంతోషం- బాబాయిలో మాట్లాడుతాను-" అన్నాడు.

"మూర్తీ! ఈ పెళ్ళి అయిదు రోజులూ, అయిదు క్షణాల్లా గడిచిపోయిందిరా - మరి ఒక అనుమానం-" అని ఆగాను.

"ఏ పెళ్ళి సంగతేనా?

"కాదు - నీ కోతల సంగతి- పున్నమినాడు మీ పెద్దలు సముద్రం మీద నుంచి వచ్చి మీరు పెట్టినవి తిని-"

పెళ్ళున నవ్వాడు మూర్తి- "అది నిజమే" అన్నాడు. నేనూ నవ్వాను. మూర్తి తన అలవాటు పూర్తిగా మార్చుకోనందుకు.

నన్ను ఆరోజు ప్రొద్దున్న బస్సు స్టాండులో దింపాడు మూర్తి.

"మరో రెండు రోజులుంటే శోభనపుటక్షంతలు వేసి వెళ్ళే వాడవు గదా-" అన్నాడు.

"ఇంకా నయం- ఇప్పటికే మా పెదనాన్న కంగారు పడుతూ వుంటాడు — అది సరే —" అని నసిగాను.

"నాకర్థమైంది రాయుడూ- మా గౌరీ నీదే - ఓ వారం రోజుల్లో ఉత్తరం రాస్తా-" అని మాటిచ్చి మూర్తి వెళ్ళిపోయాడు.

నేను రోడ్డు మీదకొచ్చాను.

డొక్కు బస్సు - ఎర్రటి రంగుది - ఆ చెట్టుక్రింద అలాగే వుంది.

ఇంకా పూర్తిగా తెల్లవార లేదు. చెట్టుక్రింద బస్సు సీట్లు పరుచుకుని పడుకున్నారు డ్రైవరూ, కండక్టరూ-

నన్ను చూడగానే బద్ధకంగా లేచారు—

వాళ్లిద్దరూ ఆరు రోజుల క్రితం చూసిన వాళ్ళే!

నేను నవ్వుతూ అన్నాను.

"అప్పట్నించీ ఇక్కడే పెట్టారా మీ కాపరం? లేకపోతే బస్సు మళ్ళీ ఫెయిలయిందా?"

వాళ్ళమాటలు విని నిర్ఘాంతపోయాను.

"అప్పట్నించేంటి ?- రాత్రేగా మీరొస్తె - ఈ బస్సులో- ఇంకా ఫస్టు బస్సు రాలేదు. అదొస్తే స్టెపినీ ఎక్కించి ఎలిపోవడమే-"

"ఇది ఆరురోజుల క్రితం బస్సు కాదా!"

వాళ్ళ మాటలు నా చెవిలో ఫిరంగుల్లా పేలాయి.

"ఆరు రోజులేంటి బాబూ! కొంపదీసి కృష్ణమూర్తింటికెళ్ళలేదు కదా- చాలా మందికి కనపడ్డాడంట-"

సుడిగాలిలా వూర్లోకి వెళ్ళాను.

కృష్ణమూర్తి ఇల్లెక్కడని" అడిగాను వూర్లో వాళ్ళను.

నల్లగా కాలిపోయి, కూలిపోయిన ఇల్లు చూపించారు.

"చాలా ఘోరం జరిగిపోయిందండి. కృష్ణమూర్తి పెళ్ళి ఆర్భాటంగా చేసారండి. ఎక్కడో ఏదో లోపం వున్నట్టుంది కరెంటులో అన్ని వేపులా మంటలంటుకున్నాయండి. నిమిషాల్లో ఇల్లంతా మంటలు. వంట నూనెలు, కిరసనాయిలు డబ్బాలు అంటుకుని మరీ విజృంభించాయండి మంటలు ఎవరూ మిగల్లేదు.....



## సాయం

"వంటలో మీవారేమన్నా సాయం చేస్తారా?"

"వంటంతా చేసి డైనింగ్ టేబుల్‌మీద పెట్టాక ఆయనకేం ఒళ్లు వంగదు. నేనే వడ్డించాలి."

* *

## పరీక్ష

"ఏమండీ కుక్క కరుస్తుందా?—" గేటు దగ్గర్నుంచి పోస్ట్‌మేన్ అడిగాడు.

"నిన్ననే తెచ్చాను. ఇంకా తెలియదు వచ్చేయండి. అదే తెలుస్తుంది" అన్నాడు వెంకటావ్.

—పద్మశ్రీ (మాణిక్యారం)

అతని మాటలు సముద్రపు హోరులా నా చెవిలో అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

నా మనసంతా వేదనతో నిండిపోయింది. ఇది కృష్ణమూర్తి చేసిన ఆఖరి ఎంటెక్! నవ్వు రాని ఎంటెక్-"

ఈ ఆరు రోజుల అనుభవం, ఆరు నిమిషాలలో పూర్తి చేసిన కృష్ణమూర్తి - కోతల కృష్ణమూర్తి.

సముద్రాల మీదనుంచి పెద్దలు వస్తారని చెప్పి పెద్దల్లో కలిసిపోయిన కృష్ణమూర్తి.

బస్సుకు టైరు అమర్చినట్టున్నారు.

"హారన్" మోగుతోంది - ప్రయాణీకులను రమ్మని.

ఆరు రోజుల (?) అనుభవం నన్ను జీవితాంతం వెంబడిస్తూనే వుంటుంది.

*



## గాయని

ఇటు తెలుగు చిత్ర రంగంలోనూ - అటు హిందీ చిత్రరంగంలో కథానాయికగా నటించి మంచిపేరు తెచ్చుకున్న నటి జయప్రద నటి మాత్రమే కాదు మంచి గాయని అని కూడా నిరూపించుకుంది. ఆనంద్—మిలింద్ దర్శకత్వంలో 'సోనేకి లంకా' చిత్రంలో జయప్రద ఒక పాట పాడింది. ఇప్పుడు తెలుగులో నిర్మాతలు అవకాశం ఇస్తే తెలుగులో కూడా పాడగలనని ఛాలెంజ్ చేస్తుంది.

— మానస

